# గుట్ట పనుల్లో కదలిక

**యాదాద్రి, –నవభూమి:** రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో చేపట్టే అభివృద్ధి పనులు ఆలయాల ప్రాశస్త్యం, క్షేత్ర విశిష్టతకు భంగం కలగకుండా, చారిత్రక ఆనవాళ్లు దెబ్బతినకుండా చేపట్టేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ మేరకు ఆలయాల అభివృద్ధి పనులతోపాటు భక్తుల సౌకర్యాలపై ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. దేవాదాయ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, ఉద్యాన, తదితర శాఖల సమన్వయంతో ఆలయ ప్రాంగణాల్లో వసతులతోపాటు సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. దీంతో పలు శాఖలకు చెందిన ఉన్నతా?ధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆలయాల్లో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉన్నాయి. స్వామివారి ప్రధాన ఆలయంలోని గర్భగుడి విమానగోపురానికి స్వర్ణతాపడం పనులు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పనులు వెంటనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దాదాపు 60కిలోల బంగారంతో స్వర్ణతాపడం పనులు ప్రారంభించనున్నారు. యాదగిరిగుట్టలో పూజా కార్యక్రమాలకు పూలు, తులసి వంటి పత్రాలను బయట నుంచి కొనుగోలు చేయకుండా దేవాలయ భూముల్లోనే వాటిని పెంచేలా చర్యలు తీసుకుంటుంది. ఇందుకోసం ఉద్యాన శాఖ అధికారులు తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని మంత్రి ఆదేశించారు.కొండ కింద చేపట్టాల్సిన పనులు దేవాలయం కొండకింద చేపట్టాల్సిన పలు పనులు అసంపూర్తి గా మిగిలిపోయాయి. ఈ పనులు నిలిచిపోవడానికి ప్రధాన కారణం బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతోనే అనే విషయం స్పష్టమైంది. సంవత్సరకాలంగా యా దగిరిగుట్ట టెంపుల్ డెవెల్‌పమెంట్ అథారిటీ(వైటీడీఏ) ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. వాటిని వీలైనం త త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోం ది. ఇండియాలోనే రెండో అతిపెద్ద పొడవైన లింక్ బ్రిడ్జి నిర్మాణ పనులు గుట్టలో చేపడుతుండగా, ఆ పనులు నిలిచిపోయాయి. ఈ పనులు మూడు నెలల్లోగా పూర్తి చేయాలని మంత్రి కొండా సురేఖ ఆదేశాలు జారీచేశారు.

రోడ్ల సందరీకరణ పనులతోపాటు ఆలయానికి ఉత్తర భాగంలోని ప్రెసిడెన్షియల్ సూట్ వైపుగల రెండోఘాట్ రోడ్డుకు కలిపే ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసింది. ఈ ఫ్లైఓవర్ ద్వారానే భక్తులు కొండపైకి వెళ్తున్నారు. వాస్తవానికి తులసీ కాటేజ్ నుంచి ఏర్పాటుచేసిన ఫ్లైఓవర్ నుంచి కొండపైకి వెళ్లి, రెండో ఘాట్ రోడ్డుకు అనుసంధానంగా ఏర్పాటు చేసిన ఫ్లైఓవర్ మీదుగా కిందకి వెళ్లాలి. ఆలయానికి విచ్చేసే ప్రధాన రహదారి నుంచి మొదటఘాట్ రోడ్డుకు అనుసంధానంగా ఏర్పాటు చేసిన ఫ్లైఓవర్ పనులు అసంపూర్తిగా నిలిచిపోయా యి. రూ. 34కోట్లతో నిర్మించతలపెట్టిన ఈ ఫ్లైఓవర్ పనులు కొవిడ్– 19 ప్రారంభమైన నాటినుంచి నత్తనడకన సాగుతున్నా యి. యాదగిరిగుట్ట దేవస్థానానికి రాకపోకల నిమిత్తం ఎగ్జిట్ ఫ్లైఓవర్ (ఉత్తర భాగంలో నిర్మించిన ఫ్లైఓవర్) పేనే ఆధారపడిన భక్తులకు... ప్రభుత్వ నిర్ణయంతో నెట్‌వర్క్ ఆర్చ్ బ్రిడ్జీ (ఎంట్రీ ఫ్లైఓవర్)తో గొప్ప ఉపశమనం లభించనుంది. మెకలై స్టీల్‌తో నిర్మించనున్న 64 మీటర్ల ఫ్లైఓవర్‌ను పూర్తి చేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం తో భక్తులకు తిప్పలు తప్పనున్నాయి.అసంపూర్తిగా అభివృద్ధి పనులు కొండకింద స్వామివారి చెంతకు వచ్చే భక్తుల కోసం అత్యాధునికంగా అన్నదాన సత్రాన్ని నిర్మించేందుకు చర్యలు చేపట్టింది. భనవం పనులు పూర్తికాగా భక్తులు భోజనాలు చేసేందుకు అరకొరగా సౌకర్యాలు ఉన్నాయి. దీంతో భక్తులు నేలపైన కూర్చొని అన్నదాన ప్రసాదాలను స్వీకరిస్తున్నారు. రూ.కోటి నిధులు కేటాయిస్తే అన్నదాన సత్రం పనులు పూర్తి కానున్నాయి. ఈ భవనం అందుబాటులోకి వస్తే వందలాది మంది భక్తులు అన్నదాన ప్రసాదాలు స్వీకరించే అవకాశాలున్నా యి. పెద్దగుట్టపై దాదాపు రూ. 2కోట్లతో వైటీడీఏ అతిథి గృహాన్ని నిర్మించింది. ఈ భవనాన్ని నిర్మించి రెండేళ్లు పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచలేదు. వైటీడీఏ మరో అతిథిగృహాన్ని ఎందుకు నిర్మించిందన్న ది ప్రశ్నార్థకంగా మారింది. రాయిగిరి చెరువు వద్ద ఏర్పాటుచేసిన శిల్పారామం పనులు తుది దశలో నిలిచిపోయాయి. ఈపనులు పూర్తయితే గుట్టకు వచ్చే భక్తులకు శిల్పారామం ఆహ్లాదకరంగా మారనుంది.కంచి కామకోటి పీ ఠంఆధ్వర్యంలో రాయిగిరిలో 20ఎకరాల్లో రూ. 43కోట్లతో వేదపాఠశాలను నిర్మించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.






నవభూమి

నల్లగొండ

అనుబంధం

21 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## కత్తులతో బెదిరించి

# ఇంట్లో చోరీ

**మేళ్లచెరువు, –నవభూమి:** మేళ్లచెరువు మండలం వెల్లటూరు కాలనీ సమీపంలోని ఓ ఇంట్లో గురువారం తెల్లవారుజామున చోరీ జరిగింది. ఐదుగురు దుండగులు ఇటుక బట్టీల నిర్వాహకుడు ఉప్పతల వెంకయ్య ఇంట్లోకి చొరబడి 5.5 తులాల బంగారం, 30 తులాల వెండి, రూ.50 వేల నగదును అపహరించుకెళ్లారు.సుమారు 2 నుంచి 3.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.బాధితుడు తెలిపిన కథనం ప్రకారం.. తన మామ చనిపోవడంతో ఆయన్ను చూసేందుకు భార్యతో కలిసి బుధవారం కోదాడ వెళ్లారు. భార్య అక్కడే ఉండగా.. కూతుళ్లిద్దరితో కలిసి తిరిగి ఇంటికి చేరేసరికి అర్ధరాత్రి ఒంటి గంటైంది.కొంత సమయం తర్వాత దుండగులు ఇంటి తలుపు రేకును కోసి లోపలికి చొరబడ్డారు. ఆ శబ్దానికి నిద్రలేచిన వెంకయ్య, అతని కూతుళ్లిద్దరి మెడలపై కత్తులు పెట్టారు. ఇంట్లో దాచిన రూ.30 లక్షలు ఇవ్వకుంటే చంపేస్తామంటూ బెదిరించారు. వెంకయ్య, అతని కూతుళ్ల మెడలో ఉన్న చైన్లు లాక్కున్నారు.బీరువాలు తెరిచి ఏడు ఉంగరాలు, జూకాలు, వెండి పట్టీలు, రూ.50 వేల నగదు అపహరించారు. దాదాపు అర్ధగంట సేపు ఇంట్లోనే వారిని భయపెడుతూ ఘటనకు పాల్పడ్డారు.తాము వెళ్లేంత వరకు ఎవరికైనా ఫోన్లు చేస్తే మరునాడే వచ్చి చంపేస్తామని బెదిరించారు. వెంకయ్య కూతుళ్ల వద్ద ఉన్న చరవాణులను లాక్కెళ్లారు. దుండగులు వెళ్లిన కొద్దిసేపటి తర్వాత తేరుకున్న వెంకయ్య..టవల్ కింద తన చరవాణి తీసుకొని సమీప ఇంటి యజమాని నాగిరెడ్డికి ఫోను చేసి జరిగిన ఘటన గురించి చెప్పారు. ఆయన కర్ర పట్టుకుని వచ్చేసరికే దుండగులు అక్కడ్నుంచి పరారయ్యారు. ఘటన గురించి బాధితుడు పోలీసులకు ఉదయం సమాచారం అందించారు.ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐ రజితారెడ్డి, ఎస్సై పరమేష్‌లను వివరాలడిగి తెలుసుకున్నారు.అప్పటికే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తనిఖీ చేశారు. దుండగులు చేతులకు గ్లౌస్‌లు వాడినట్టు గుర్తించారు. డాగ్ స్క్వాడ్ కూడా వెల్లటూరు వైపు, కోదాడ రోడ్డులో హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్దకు వెళ్లి వెనుదిరిగింది. దాదాపు రెండు గంటల విచారణ అనంతరం ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు ఎస్పీ విలేకరులకు తెలిపారు.



## ఘనంగా పద్మశాలి యువజన సంఘం గణేష్ నిమజ్జనం

### లడ్డు ప్రసాదం వేలంలో దక్కించుకున్న సూరపల్లి శ్రీనివాస్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 20** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మార్కండేయ స్వామి దేవాలయం వద్ద ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి సంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డువేలం పాటలో 70 వేల రూపాయలకు సూరపల్లి శ్రీనివాస్ లడ్డున కైవసం చేసుకున్నారు. అనంతరం యువకుల నృత్యాలు కోలాటాల ఊరేగింపు లో స్వామివారి నిమజ్జన ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు భారత లవ కుమార్, పద్మశాలి యువజన సంఘం గౌరవ సలహాదారులు సురపల్లి రమేష్, భోగ స్వామి, వనం వెంకటేష్,మధ్యలమ్మ దేవాలయం అధ్యక్షుడు సురపల్లి రామ్, యువజన సంఘం అధ్యక్షుడు గంజి యుగంధర్, ఉపాధ్యక్షులు రుద్ర చంద్రప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు అరవింద్, సహాయ కార్యదర్శి ఆ టీపాముల ధర్మేందర్, సూరపల్లి జగదీశ్వర్, కార్యవర్గ సభ్యులు మదినాల మహేష్, శీను, భోగ సాయి తేజ, ఏలే శివ, చిలువేరు ఉదయ్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## టిపీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్,ఆర్టీఐ సెల్ కన్వీనర్‌గా హైకోర్టు న్యాయవాది హనీఫ్ పాష



**మిర్యాలగూడ సెప్టెంబర్ 20:-** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామానికి చెందిన షేక్ హనిఫ్ పాషను టీపీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్, ఆర్టిఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా నియమిస్తూ టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఈ నెల 12న ఉత్తర్వులు జారీ చేశారు. నియామక ఉత్తర్వులు తక్షణ అమల్లోకి వస్తాయని,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాష కృషి చేస్తారని అశోక్ గౌడ్ ఆకాంక్షించారు. హనీఫ్ పాషకు లీగల్ సెల్ సభ్యులు అభినందనలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పెద్దలకు, టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ అశోక్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## వర్షంతో ప్రజల హర్షం

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 20:-** మిర్యాలగూడ పట్టణం, మండల ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8:30 గంటల వరకు భారీ వర్షం ఉరుములు, మెరుపులు, పిడుగుపాటు మధ్య కురిసింది. గత 15 రోజుల క్రితం పడ్డ వర్షాలే, పది రోజులుగా ఉక్కపోతతో బాధ పడుతున్నారు. నేటి వర్షంతో ఊరట చెందారు. మొత్తం మీద సుమారు10 మిలి మీటర్ల వర్షపాతం నమోదైంది.

### 101 యూత్ అసోసియేష గణనాధుని

# లడ్డు రూ.2,22,222

- భారీ గణనాధుని శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు
- దక్కించుకున్న కొయ్యడ శ్రీనివాస్ గౌడ్





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 20** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో 101 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 23 ఫీట్ల భారీ గణనాధుని శోభాయాత్రను గురువారము అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరము గణనాధుని 51 కేజీల లడ్డుని వేలంపాటలో కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ రూ.2,22,222 లకు దక్కించుకున్నాడు. అనంతరము యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా లక్కీ డ్రా లో యమహా స్కూటీని మైల మధు గెలుచుకున్నారు.భారీ గణనాధుని శోభాయాత్రలో ప్రజలు ,మహిళలు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోటే రజిత రాజు,యూత్ అధ్యక్షులు వంగూరి బాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు చేరాల సుధీర్, ఉపాధ్యక్షులు దొడ్డమోని సురేష్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి వంగూరి సతీష్ ,సహాయ కార్యదర్శి చేరాల లింగస్వామి, కోశాధికారి వంగూరి శివ శంకర్,క్రీడల కార్యదర్శి దొడ్డమోని దినేష్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శులు దొడ్డమోని ఉదయ్, బాలమైసి నవీన్, గౌరవ సభ్యులు పూప్పాల రవి ,వంగూరి క్రాంతి కుమార్, కట్కూరి లింగస్వామి, చేరాల నవీన్, చేరాల కిరణ్ కుమార్, చెక్క శ్రీకాంత్, వంగూరి రాము , చేరాల విక్రం, వంగూరి రాజ్ కుమార్, చేరాల నరేష్, చింతల కుమార్,పుప్పాల శివ, వంగూరి బాలరాజు ,వంగూరి కుమార్, వంగూరి కుమార్,కస్తూరి అనిల్, ధనమోని విజయ్ ,గునిగంటి శేఖర్, దొడ్డమోని వంశీ,అన్నం రాజేష్ ,చిట్టిమల్ల ప్రవీణ్, గునిగంటి శంకర్, పుప్పాల ప్రవీణ్,చేరాల శ్రీకాంత్,ధనమోని శివ, దామెర స్వామి,చేరాల నిఖిల్, చేరాల మహేందర్, వంగూరి అరుణ్,దామెర శివ, అనిల్,గాండ్ల సన్నీ, పుప్పాల సతీష్, బాలమైసి అరవింద్, వంగూరి శివ,కౌడే రవి , విష్ణు , వైష్ణవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### ఊరికోసం.. సొంత

# భూమి అమ్మి!

**చౌటుప్పల్, –నవభూమి:** ఎమ్మెల్యే భరోసా.. నూతనంగా ఎన్నికైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఇటీవల కలిసి శ్రీనివాస్‌రెడ్డి తన గోడు వెల్లబోసుకున్నారు.ప్రజలకిచ్చిన మాట కోసం, నాలుగూళ్ల సమస్య పరిష్కరించాలని తన ప్లాటు అమ్మి ఈ పనిని పూర్తి చేశానని వివరించారు. ఎమ్మెల్యే పెద్ద మనసుతో స్పందించారని, ఊరికోసం కష్టపడ్డావని తనను అభినందించారని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారని తెలిపారు.ఇక్కడి భారీ యంత్రాలు, మీటర్ల లోతు తవ్వి అందులో అమరుస్తున్న పైపులు చూస్తుంటే ఇది కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సాగునీళ్లు వచ్చేందుకు తవ్వుతున్న కాలువలా ఉంది కదా?.. కానీ కాదు.. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో దాదాపు పదిహేనేళ్లుగా ప్రజలెదుర్కొంటున్న మురుగు సమస్యను తీర్చేందుకు తవ్విన డ్రైనేజీ కాలువ. నాలుగు గ్రామాల ప్రజల రాకపోకలకు ఆటంకంగా మారిన సమస్యను పరిష్కరిస్తానని ప్రజలకిచ్చిన మాట ప్రకారం మూడేళ్ల క్రితం అప్పటి గ్రామ సర్పంచి శ్రీనివాస్‌రెడ్డి నడుం బిగించారు. కాలువ నిర్మించేదెలానని ఆలోచించి అప్పటి ఎమ్మెల్యేను ఆశ్రయించారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తానని భరోసా ఇవ్వడంతో పనులు ప్రారంభించారు. తన సొంత ప్లాటు అమ్మి రూ.65 లక్షలు సమకూర్చుకుని రెండేళ్లు శ్రమించి మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు.ఆ గ్రామ పంచాయతీకి వచ్చేది ఏడాదికి రూ.7.50 లక్షల ఆదాయం. ప్రభుత్వ ఆర్థిక సంఘం నిధులు నెలకు రూ.2లక్షలు మంజూరవుతాయి. సిబ్బంది వేతనాలకు రూ.8లక్షలు ఖర్చవుతుంది. గ్రామంలో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఇతర నిర్వహణకు ఈ డబ్బు సరిపోతుంది. కాలువకు అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి మంజూరవుతాయనే భరోసాతో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల సూచనల ప్రకారం పని ప్రారంభించారు.కాలువ పొడవునా.. అడుగున బండరాళ్లే ఉండడంతో కంప్రెషర్‌తో కొన్ని నెలలపాటు పగులగొట్టించారు. నలభై మీటర్ల ఎత్తుతో, యాభై మీటర్ల పొడవుండే చిన్నపాటి గుట్ట అడ్డుగా ఉండడంతో హిటాచీ యంత్రంతో తవ్వించారు. మూడొందల మీటర్ల దూరంలో ఉన్న ప్రభుత్వ భూమి వరకు కాలువను తవ్వి ప్రత్యేకంగా ఆర్‌సీసీ పైపులు అమర్చారు. ప్రభుత్వ భూమిలోకి చేరే మురుగు ఇంకేలా అర ఎకరం విస్తీర్ణంలో స్టోరేజీ ట్యాంకు తవ్వించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందనే భరోసాతో మూడేళ్ల క్రితం ప్రారంభించి.. హిటాచీ యంత్రం రెండేళ్లు, జేసీబీ ఆర్నెల్లు, మూడు కంప్రెషర్లు ఏకధాటిగా పని చేశాయని, గతేడాది నవంబరులో పని పూర్తి చేశామని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నిధులు మంజూరు కాకుండానే రాష్ట్రంలో ప్రభుత్వం మారిపోయింది. సర్పంచి పదవీకాలం కూడా పూర్తయింది.



## సిడబ్లుసి సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ- అవగాహన ర్యాలీ



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 20:–** కేంద్ర ప్రభుత్వ స్వచ్చత హీ సేవా స్వభావ స్వభావ స్వచ్చత – సంస్కార స్వచ్ఛత కార్యక్రమం కింద మిర్యాలగూడ పట్టణంలో కేంద్ర జలవనరుల సంఘం(సిడబ్లుసి) మిర్యాలగూడ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, స్వచ్చత అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ నెల17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్చత పక్షోత్సవాలలో భాగంగా స్థానిక ఎన్ఎస్పి క్యాంపులోని సిడబ్లుసి సబ్ డివిజన్ కార్యాలయం నుండీ సాగర్ రోడ్డు, ఆర్టీసి బస్టాండ్, రాజీవ్ చౌక్ వరకు అక్కడ క్యాంపుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సబ్ డివిజనల్ ఇంజనీర్ సంతోష్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ నరేందర్ లు మాట్లాడుతూ ర్యాలీ నిర్వహిస్తునే రోడ్లపై చెత్తా సేకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సోమేష్, వెంకన్న, విద్యార్థులు, సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 20:–** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని స్థానిక మునిసిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కోరారు. శుక్రవారం స్థానిక బకాల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వచ్చత హి సేవా స్వభావ స్వచ్చత కార్యక్రమం కింద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం మునిసిపల్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతతోనే ఆరోగ్యమని, పాఠశాలల, ఇళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అన్ని పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కర్ణకార్ రెడ్డి పాల్గొన్నారు.






### తక్కువ సమయం, తక్కువ డబ్బుతో

# అధిక సంపాదన ఆశతో

◆ సైబర్ నేరగాళ్ల చేతిలో లక్షలు పోగొట్టుకున్న మిర్యాలగూడ వాసులు









**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 20:–** ఆశ కొద్ది కొంతమంది తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలన్న ఆశతో ఆర్థిక నేరగాళ్ల వలలో చిక్కి మోసపోతున్నారు,ఆండ్రాయిడ్ ఫోన్ ఉంటే చాలు ఇంట్లో కూర్చుని డబ్బు సంపాదించవచ్చన్న ప్రకటనతో కొత్త ఆశలకు రెక్కలు తొడిగారు. తీరా మోసపోయి తలలు పట్టుకుంటున్నారు. మిర్యాలగూడలో ఓ ఆన్లైన్ యాప్ వలలో చిక్కి సుమారు 400 మంది దురదృష్టాన్ని కొనితెచ్చుకున్నారు, నష్టపోయారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఐఏఎస్ యాప్ ద్వారా వేలు లక్షలు సంపాదించవచ్చని కొందరు కేటుగాళ్లు ఒక ట్రావెల్స్ లో దుకాణం పెట్టీ అమాయకులను బురిడీ కొట్టించిన (విషయం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఒక రీల్ కు లైక్ చేస్తే చాలు డబ్బులు మీ వాలెట్లో జమ అవుతాయని ఆశ చూపించారు ముందుగా డిపాజిట్ చేసిన డబ్బును పట్టి టాస్కులు ఇచ్చి వారి వాలెట్లో డబ్బులు జమ అయినట్లు మెసేజ్ పంపిస్తారు పి వన్ కేటగిరీలో 2100 ఐఏఎస్ యాప్ లో డిపాజిట్ చేస్తే రోజుకు ఐదు రీల్స్ పంపి ఒక్కో రీలు కి లైక్ కొట్టడం ద్వారా 15 రూపాయలు చొప్పున 75 రూపాయలు వాలెట్లో జమ అయినట్లు చూపుతారు. పి టు కేటగిరిలో రూ.5,500లు డిపాజిట్ చేస్తే రోజుకి 10 రూల్స్ పంపి రీల్ కి 20 రూపాయల చొప్పున 200 వాలెట్లో జమ అయినట్లు చూఫారు. పి3 స్టేజ్లో 18,300 డిపాజిట్ చేస్తే 15 టాస్కులు ఇచ్చి ఒక్కో దానికి 44 రూపాయల చొప్పున 660 రూపాయలు జమ అయినట్లు చూపారు. ఇలా లక్షల వరకు డిపాజిట్ చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో ఆశావహులు డిపాజిట్లు చేసి వారు పంపిన రిల్స్ కి లైక్లు కొడుతూ వస్తున్నారు, తీరా 10 రోజులుగా యాప్ పనిచేయకపోవడం కార్యాలయానికి తాళం వేయడంతో డిపాజిటర్లు లబోదిబోమంటున్నారు. ఇప్పటివరకు సుమారు 400 మంది నుండి 25 లక్షల రూపాయల వరకు వసూలు చేసి ఉడాయించినట్లు తెలిసింది. సంసారాలు సాగలేక, తమ సంపాదన సరిపోక సహజంగా ఆశలను రేకిత్తిస్తున్నారు, ఆశలను చంపుకోలేక సతమతమవుతున్న మధ్యతరగతి ప్రజలు మరింత సులువుగా మోసగాళ్ల చేతుల్లో చిక్కి తమకు ఉన్నదంతా, సర్వస్వాన్ని కోల్పోతున్నారు

# ఉల్లి ధర పెరుగుతోంది

**భానుపురి, –నవభూమి:** ఉల్లి లేకుండా ఏ వంటకం రుచికరంగా ఉండదు. అవి లేకుండా కూరలు వండాలంటే ఎవరూ ఇష్టపడరు. ప్రస్తుతం వాటి ధర రోజురోజుకూ ఎగబాకుతోంది.రెండు నెలల క్రితం రూ.20 పలికిన ధర నేడు మూడింతలు పెరిగింది. ఉల్లి ధర కేజీ రూ.60 వరకు వ్యాపారులు విక్రయిస్తున్నారు. సామాన్యులు వీటిని కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా ఉంది. వీటి నియంత్రిణకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.ఇదీ పరిస్థితి ఉమ్మడి నల్గొండ జిల్లాలో 367 మంది హెూల్సేల్ వ్యాపారులు ఉన్నారు. వీరంతా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి జిల్లాకు ఉల్లిని దిగుమతి చేసుకుంటారు. ప్రతి వ్యాపారి నెలకు 20 నుంచి 30 టన్నుల వరకు ఉల్లిని దిగుమతి చేస్తారు. రవాణా ఖర్చులతోపాటు డిమాండ్ ఏర్పడటంతో ఉల్లికి ధర పెరుగుతోంది. ఉమ్మడి జిల్లాలో ఉల్లి పంట సాగు ఎక్కడా చేపట్టరు. జిల్లాలోని హెూల్సేల్ వ్యాపారులు ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రస్తుతం మహారాష్ట్ర, కర్ణాటకలో పంట సాగు తగ్గడంతోపాటు, వరదల కారణంగా ధరలపై ప్రభావం చూపుతోంది. దీంతో జిల్లాలోని హెూల్సేల్ వ్యాపారులు అధిక ధరలకు కొనుగోలు చేసి దిగుమతి చేసుకుంటున్నారు. ఇక్కడికి వచ్చేసరికి రవాణా, ఇతర ఖర్చులు అధికమవుతున్నాయి.పరిమాణం తక్కువ ఉమ్మడి నల్గొండ జిల్లాకు దిగుమతి చేసుకున్న ఉల్లి పరిమాణం తక్కువగా ఉంటోంది. ప్రస్తుతం తెల్ల, ఎర్ర ఉల్లిగడ్డలు మార్కెట్లో లభ్యమవుతున్నాయి. వీటిలో తెల్లరకం ఉల్లిగడ్డలు చిన్నవిగా ఉంటున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పంట మునిగిపోవటంతో కొరత ఏర్పడింది. దీంతో పెద్ద సైజు ఉల్లిగడ్డలు మార్కెట్కు రావటం లేదు. ఎర్ర ఉల్లిగడ్డ ఎక్కువగా వచ్చినా ప్రజలు తెల్లవాటినే కొనుగోలు చేస్తున్నారు.

